మొతికి రామారావు సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర-గాజువాక : భారత కమ్యూనిస్ట్ పార్టీ సభ్యుడు, గాజువాక మార్కెట్ చిల్లర వర్తకుల సంఘం అధ్యక్షులు మొతికి రామారావు సేవలు ఎనలేనివని వక్తలు కొనియాడారు. స్వర్గీయ రామారావు సంస్మరణ కార్యక్రమం శనివారం గాజువాకలో జరిగింది. రామారావు చిత్ర పటానికి సిపిఐ నాయకులు, వర్తక సంఘం ప్రతినిధులు, విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ ఉద్యోగులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ రామారావు సిపిఐ సభ్యునిగా పనిచేస్తూనే గాజువాక మార్కెట్ చిల్లర వర్తకుల సంక్షేమం కోసం కృషిచేశారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనను స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు జి.ఆనంద్, కె.అచ్యుతరావు, పి.దుర్గారావు, గద్దయ్య, వర్తక సంఘం ప్రతినిధులు పప్పు అప్పారావు, దొడ్డి మల్లేశ్వరరావు, కర్రి వేంకటేశ్వరరావు, కో.ఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, రామారావు కుమారుడు ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

దబ్బంద టిడ్కో ఇళ్లకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ రెహమాన్

విశాలాంధ్ర-విశాఖ : దబ్బందలో ఉన్న టిడ్కోఇళ్లకు తాగు నీరు, విద్యుత్, రహదారులు, బస్సు సౌకర్యం, ఆస్పత్రి ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ రెహమాన్ డిమాండ్ చేశారు. సిపిఐ బృందం శనివారం దబ్బందలోని 40 బ్లాక్కుల్లో ఉన్న 1920 టిడ్కో ఇళ్లను పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడ్కో ఇళ్ల వద్ద తుప్పలు పెరిగి పాములు, విష కీటకాలు ఎప్పుడు ఎవర్ని కాటు వేస్తాయో అని అక్కడ ఉన్న వారు భయపడుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కారించాలని విజ్ఞప్తి చేశారు. టిడిపి ప్రభుత్వం 2016లో టిడ్కో ఇళ్ల లబ్దిదారుల నుంచి రూ. 25 వేల నుండి లక్ష దాకా కట్టించుకున్నారని తెలిపారు. టాటా, డీఈసీ సంస్థలతో నిర్మాణాలు చేపట్టాయని, 2019 వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెండింగ్ పనులు పూర్తి చేయలేదన్నారు. వైసిపి ప్రభుత్వం లబ్దిదారుల నుంచి లోన్ ద్వారా డబ్బులు తీసేసుకుందని అన్నారు. బ్యాంకులు నెలసరి వాయిదాలు వారితో కట్టించుకుంటున్నాయని, ఒక నెల వాయిదా కట్టకపోతే వడ్డీ మీద వడ్డీ వేస్తూ లబ్దిదారులను ఇబ్బంది పెడుతున్నాయని విమర్శించారు. నేటి వరకూ దబ్బందలో ఉన్న టిడ్కో ఇళ్లకు మంచినీరు, విద్యుత్, రోడ్లు లేవన్నారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కారించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు ఏ.దేవుడమ్మ, సిహెచ్.కాసుబాబు, ఆరిలోవ ఏరియా కార్యదర్శి కె.లక్ష్మణరావు, బి.పుష్పలత కె.సందీప్, బి.లక్ష్మి, పి.వి.వి.మూర్తి, పి.లీలవేణి, జి. లక్ష్మి, ఎండి.నగ్మా బేగం పాల్గొన్నారు.

విశాఖ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు కోర్టు స్టే తొలగింది : ఎంపీ శ్రీభారత్

విశాలాంధ్ర-విశాఖ సిటీ : విశాఖ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు కోర్టు స్టే తొలగిందని ఎంపీ శ్రీభరత్ అన్నారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.500కోట్లతో చేపడుతున్న స్టేషన్ అభివృద్ధి పనులు 18 నుంచి 21 నెలలో పూర్తికానున్నాయని పేర్కొన్నారు. ఇప్పుడు ఉన్న 8 ప్లాట్ ఫామ్‌లతో పాటు మరో ఆరు ప్లాట్ ఫామ్‌లు రానున్నాయన్నారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కు జనరల్ మేనేజర్ గా సందీప్ మాధుర్ ను నియమించడం సంతోషదాయకమన్నారు.త్వరలో ఆయన బాధ్యతలు స్వీకరిస్తారని తెలియజేశారు. విశాఖ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. రికార్డ్ సాధించే విధంగా యోగ డే వేడుకలను నిర్వహించదానికి సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. ఎమ్మెల్సీ చిరంజీవి మాట్లాడుతూ ఈనెల 12వ తేదీకి రాష్ట్రంలో రాక్షస పాలన పోయి ఏడాది పూర్తవుతుందన్నారు. దక్షిణకొస్తా రైల్వేను గత వైసిపి ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైల్వే జోన్ కార్యకలాపాలపై దృష్టి సారించిందన్నారు. జగన్ ఆంధ్రప్రదేశ్ ను రాజధాని లేని రాష్ట్రంగా చేశారని ధ్వజమెత్తారు. మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారన్నారు. జగన్ నిరుద్యోగులకు నిరాశ కలిగించారని, నిరుద్యోగులు పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి, జిల్లా ఉపాధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్ పాల్గొన్నారు.

పేద కుటుంబానికి అండగా మండల జనసేన నాయకులు

రూ.40 వేలు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-అనందపురం : మండలంలో ఆనందపురం గ్రామ పంచాయతీ 24 కాలనీకి చెందిన పీతల. శ్రీను కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో ఇటీవలే మృతిచెందారు. భార్య పీతల నాగమణి భర్త మరణంతో పెద్ద దిక్కును కోల్పోయారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని స్థానిక జనసేన నాయకురాలు కుప్పా రామలక్ష్మి ఈ విషయాన్ని భీమిలి జనసేన పార్టీ ఇన్చార్జ్ సందీప్ పంచకర్ల, నాయకులు, శ్రీనుబాబు మండల నాయకులకు తెలిపారు. ఇంచార్జ్ ఆదేశాల మేరకు శనివారం కుటుంబానికి అండగా సుమారుగా 40 వేల రూపాయలు నగదును శీను భార్య నాగమణికి ఆనందపురం మండల కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా కష్ట కాలంలో కుటుంబానికి అండగా జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా రూరల్ కార్యదర్శి మజ్జి శ్రీను, జనసేన మండల అధ్యక్షుడు తమ్మిన అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి కోరుకొండ మూర్తి, ఉపాధ్యక్షులు తాడివాడ శివకృష్ణ, కుప్ప రామలక్ష్మి, లోడగల సురేష్, సుబ్బు, బాయిన ఆనంద్, తదితర నాయకులు పాల్గొన్నారు.

10న విశాఖలో 'ఫ్యాప్సీ' పురస్కారాలు!

విశాలాంధ్ర-విశాఖపట్నం : విశాఖ వేదికగా ఈనెల 10న నగరంలోని ఓ హోటల్‌లో 'ఫ్యాప్సీ' (ఫెడరేషన్ ఆఫ్ ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ) అవార్డులందజేయనున్నట్టు ఆ సంఘం ఏపీ అధ్యక్షులు కంకటాల మల్లికార్జునరావు(మల్లిక్) వెల్లడిరచారు. ఈమేరకు నగరంలోని ఓ హెూటల్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫ్యాప్సీ ఎక్సలెన్స్-2025 పేరిట నిర్వహించనున్న ఈ అవార్డుల పురస్కారానికి ఏపీ పరిశ్రమల మంత్రి టీజీ భరత్‌తో పాటు పలువురు పారిశ్రామిక వేత్తలు, మరికొంతమంది ప్రముఖులు హాజరు కానున్నట్టు నిర్వాహకులు తెలిపారు. 11 రంగాల్లో ప్రముఖ పరిశ్రమలకు జ్యూరీ అవార్డులు ఎంపిక చేసిందని, అందుకు ఏపీ వ్యాప్తంగా ఇప్పటికే 90నామినేషన్లు అందాయన్నారు. సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ సీవీ అచ్యుతరావు మాట్లాడుతూ ఏపీ విభజన తర్వాత తొలిసారి భారీ ఎత్తున నిర్వహించనున్న పురస్కార కార్యక్రమం ఇదన్నారు. మేనేజింగ్ కమిటీ సభ్యురాలు డాక్టర్ హేమ గరిగపాటి మాట్లాడుతూ తమ సంఘానికి 250మంది వరకు సభ్యులున్నారని, ప్రభుత్వం నిర్వహించే ఏ కార్యక్రమంలోనైనా తమ సంఘంలోని ఓ వ్యక్తిని ఆహ్వానిస్తోందని కొనియాడారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు దోహదపడేలా పారిశ్రామికంగా ప్రోత్సహించేందుకే ఈ అవార్డులందజేస్తున్నట్టు తెలిపారు. సంఘం ఉపాధ్యక్షులు ఎ.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున తమకు అన్ని విధాలా సహకారమందుతోందని, తాము కూడా ఇప్పటి వరకు అనేక సార్లు ప్రభుత్వ పెద్దల్ని కలిసి సమస్యలపై చర్చించామని గుర్తు చేశారు. ఇప్పటికే తమ సంఘం తరపున అనేక విజయాలు సాధించామని మేనేజింగ్ కమిటీ మరో సభ్యుడు సీహెచ్ కిషోర్ కుమార్ తెలిపారు.

గీతంలో సైబర్ సెక్యూరిటీపై ఎఫ్‌డిపి ముగింపు

విశాలాంధ్ర-మధురవాడ : సైబర్ ముప్పులను ఎదుర్కొనే పరిజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్ లోని కేంద్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ కు చెందిన సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్ కంప్యూటింగ్ (సి-డాక్) సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న సైబర్ సెక్యూరిటీ ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ కార్యక్రమం (ఎఫ్‌డిపి) శనివారం తేది 07-05-2025న ముగిసింది. ప్రముఖ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, పరిశ్రమల నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సి-డాక్ అసోసియేట్ డైరక్టర్ మరియు శాస్త్రవేత్త కె.ఇంద్రవేణి, సి-డాక్ ప్రాజెక్టు డైరక్టర్ మహ్మద్ ఇర్ఫాన్ మాట్లాడుతూ విద్యా సంస్థలు సైబర్ భద్రత సిద్ధాంత మరియు మానవ వనరుల అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ప్రస్తుతం ఉన్న భద్రత లోపాలు, కృత్రిమ మేధ ఆధారిత సైబర్ ముప్పులు, డిజిటల్ మౌలిక సదుపాయాలు భద్రత ప్రాముఖ్యత గురించి వివరించారు. గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ అరుణ్ కుమార్ డిజిటల్ భద్రత పెంపుకు, సైబర్ సెక్యూరిటిలో అకడమిక్ ఇండస్ట్రి సహకారాన్ని బలపర్చడంలో గీతం చేస్తున్న కృషిని వివరించారు. ఈ ఆరు రోజులు పాటు జరిగిన ఈ ఎఫ్‌డిపిలో నిపుణులు నేతృత్వంలోని సెషన్లు, ప్రాక్టికల్ వర్క్‌షాప్‌లు, సమకాలీన సైబర్ సెక్యూరిటి ధోరణుల పై చర్చలు జరిగాయన్నారు. ముఖ్యంగా ఐఓటి భద్రత, వల్నరబిలిటి మరియు ప్రామాణిక రక్షణ వ్యూహాలు వంటి అంశాలు దృష్టి పెట్టామన్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ జి.లక్షేశ్వరి, సీనియర్ ఫాకల్టీ సభ్యులు డాక్టర్ కె.నవీన్ కుమార్, డాక్టర్ విక్రమ్ ధీమాన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికేట్‌లు అందజేశారు.

పోర్టల్ సేవలు తాత్కాలికంగా నిలిపివేత

విశాలాంధ్ర-అనందపురం : గ్రామ/వార్డు సచివాలయ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఏపీ సేవ పోర్టల్ సేవలను మైక్రోసాఫ్ట్ అజుర్ క్లౌడ్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డేటా సెంటర్‌కు తరలింపు (మైగ్రేషన్) పనులు చేపట్టనున్న నేపథ్యంలో 7వ తేదీ నుండి 10 వరకు పోర్టల్ సేవలు తాత్కాలికంగా నిలిపివేయబడినని ఎంపీడీవో వి.జానకి తెలిపారు. వార్డు, గ్రామ సచివాలయ డైరెక్టర్ ఎం శివ ప్రసాద్ ఆదేశాల మేరకు ఈ నేపథ్యంలో జూన్ 7 (శనివారం) ఉదయం 6 గంటల నుండి జూన్ 10 (మంగళవారం) రాత్రి 11 గంటల వరకు పోలీస్ సేవలకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. ఈ కారణంగా ఆదాయ ధ్రువీకరణ పత్రం, సమగ్ర ధ్రువీకరణ పత్రం భూమి మ్యూటేషన్లు, రేషన్/రైస్ కార్డులు ఇల్లు స్థల పట్టాలు, వృద్ధాప్య పత్రాలు, వివాహ ధ్రువీకరణ పత్రం, రెవెన్యూ వాటర్ ట్యాక్స్ పట్టణ పరిపాలన సేవలు, మత్స్యశాఖ సేవలు నిలిపివేయబడినని తెలిపారు. మిగిలిన అన్ని ఇతర ప్రభుత్వ సేవలు మీసేవా కేంద్రాల ద్వారా యథావిధిగా అందుబాటులో ఉంటాయని శాఖ వెల్లడించారు. ప్రజలెవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఈమైగ్రేషన్ పనులకు సహకరించాలన్నారు. సాంకేతిక మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం చేపట్టిన ఈ చర్యకు ప్రజలు సహకరించాలన్నారు.

రాజకీయ కురువృద్ధుడు పల్లా సింహాచలం కన్నుమూత

- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఇంట్లో విషాదం
- పల్లా శ్రీనివాసరావుకు పితృ వియోగం

విశాలాంధ్ర -గాజువాక: రాజకీయ గురువృద్ధుడు పల్లా సింహాచలం(88) కన్నుమూశారు. ఈయన ప్రస్తుత తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు, తండ్రి పల్లా సింహాచలం ప్రస్థానం రాజకీయంలో పెను సవాళ్లతో కూడుకొని గడిచిందని చెప్పవచ్చు. సింహాచలం గత సంవత్సర కాలంగా అస్వస్థతులుగా ఉన్నారన్న సంగతి విధితమే. ఈ క్రమంలో నగరంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాసను విడిచారు. దీంతో వారి ఇంట్లో విషాదఛాయలు నెలకొన్నాయి. మాజీ ఎమ్మెల్యే పళ్ళ సింహాచలం రాజకీయ ప్రస్థానం చూసినప్పుడు పలు ఆసక్తికరమైన విషయాలు గోచరిస్తాయి. ఒక రకంగా చెప్పాలంటే సింహాచలం రాజకీయ ప్రస్థానం సుమారు 6 దశాబ్దాలుగా ప్రజలలో మమేకమై జీవించిన విషయం మనకు అవగతం అవుతుంది. సింహాచలం 1994 నుంచి 99 వరకు ఐదేళ్లపాటు విశాఖపట్నం 2 నుంచి ఎంఎల్ఏగా విశేషమైన సేవలు అందించారు. అంతకుముందు తన రాజకీయ ప్రస్థానంలో 1974లో గాజువాక మేజర్ పంచాయతీకి సర్పంచ్‌గా ఎన్నికై ఆ ప్రాంత అభివృద్ధిలో విశేషమైన ప్రతిభను కనబరిచారు. అంతేకాకుండా రాజకీయ జీవితం కొనసాగించడంతో పాటు కార్మిక ప్రయోజనాల కోసం పలు హెూదాల్లో పనిచేసి శ్రమశక్తి అవార్డును కూడా తన సొంతం చేసుకున్నారు. కార్మిక ఉద్యమాల్లో పళ్ళ సింహాచలం పాత్ర చరిత్ర పుటల్లో ఒక అధ్యాయంగా నిలుస్తూ ఉంటుందని రాజకీయ మేధావులు ఇప్పటికీ చెబుతూ ఉంటారు. కార్మిక ఉద్యమంలో కీలక భూమిక పోషించడంతోపాటు తనకున్న శక్తి యుక్తులను ప్రదర్శించి కార్మిక పోరాటాల్లో పాల్గొని విజయవంతమైన జీవితాన్ని గడిపారు అని చెప్పడానికి తను తీసుకున్న రాజకీయ బాటే ఎందుకు నిదర్శనమని మనం చెప్పవచ్చు. ఈక్రమంలో పళ్ళ సింహాచలం తెలుగుదేశం పార్టీ సభ్యుడిగా కొనసాగించిన కాలం నుంచి తిరిగి తన తుది శ్వాస విడిచే వరకు అదే పార్టీలో కొనసాగడం ఒక ఉదాహరణగా మనం పేర్కొనవచ్చు. మరోవైపు తన రాజకీయ వారసుడిగా కుమారుడు పల్లా శ్రీనివాసరావును రాజకీయ యవనికకు పరిచయం చేసే ఉన్నత స్థితిలో నిలబెట్టడం కూడా మనం ఈ సందర్భంగా విశ్లేషించుకోవలసిన అవసరం ఎంతైనా సముచితం. ప్రస్తుతం పళ్ళ సింహాచలం తనయుడు పల్ల శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ రాజకీయ రణరంగంలో అధ్యక్షుడిగా నియమించబడడం ఒక కీర్తి కిరీటం అయితే, 2024 ఎన్నికల్లో పార్టీ విజయదుందుభిలో గాజువాక నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా అత్యధిక ఓట్లు సాధించి అవురా అనిపించుకున్న నాయకుడిగా వెలుగొందడం గొప్ప విషయంగా రాజకీయ విశ్లేషకులు తమ విశ్లేషణలో చెబుతూ ఉంటారు. తనయుడు ఎదుగుదల చూసి తండ్రిగా ఎంతో స్వాంతనను పొంది ఉంటారన్నది చెప్పకనే చెబుతున్న అంశం. పునరపి మరణం పునరపి జననం అన్న వేదోక్తి సారాన్ని ఎవరైనా శిరస్సు వంచి తీసుకోవలసిన ఒక భావన అయితే, ఇదే సృష్టి సృష్టి రహస్యంగా సకారాత్మక ధోరణిలో ఎవరికైనా స్వీకరించక తప్పని పరిణామంగా తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రస్తుతం సింహాచలం పార్థివ దేహం సీతంపేట ఆయన స్వగృహంలో ఉంది. ఆదివారం ఉదయానికి స్వస్థలం గాజువాక స్వగృహంలోకి మాజీ ఎమ్మెల్యే వాళ్ల సింహాచలం పార్థివ దేహాన్ని తరలిస్తారని కార్యాలయ సిబ్బంది తెలిపిన సమాచారం. కాగా సింహాచలం అంత్యక్రియలు ఉదయం 11 గంటల నుంచి గాజువాక హై స్కూల్ రోడ్లన్నీ తన స్వగృహం నుండి ప్రారంభం అవుతాయని పార్టీ వర్గాలు తెలిపాయి.

మంత్రి సుభాష్ పరామర్శ...

బ్యూరో-విశాఖపట్నం : గాజువాక ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతి విచార కరమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి సుభాష్ అయన ఇంటికి వెళ్లి ఓదార్పు, మనోధైర్యం కల్పించారు.

స్వర్గీయ పల్లా సింహాచలం మృతి తెలుగుదేశం పార్టీకు తీరనిలోటని అన్నారు. సింహాచలం ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. 80వ దశకం నుంచి రాజకీయాల్లో ఉన్న సింహాచలం విశాఖ-2 ఎమ్మెల్యేగా ఎనలేని సేవలందించారని, నగర అభివృద్ధికీ, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. పల్లా శ్రీనివాసరావుకి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ చేశారు.

ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నివాళి...

పీఎం పాలెం : కార్మిక నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం విశాఖ అభివృద్ధికి విశేష కృషి చేశారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. రాజేంద్రనగర్ లోని నివాసంలో సింహాచలం భౌతిక కాయానికి శనివారం పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పల్లా సింహాచలం మరణం టీడీపీకి, విశాఖ ప్రజలకు తీరని లోటని ఆయన పేర్కొన్నారు. టీ.ఎన్.టి.యు.సి. నాయకుడిగా పారిశ్రామిక ప్రాంతంలో కార్మికుల పక్షాన చేసిన పోరాటాలను ప్రజలు మరచిపోలేరన్నారు. సింహాచలం కుమారుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు గంటా తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

భక్తజన సంద్రంతో మునిగిన సింహగిరి

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి ఆలయం భక్త జన సంద్రం తో మునిగి పోయింది. పాఠశాలలు, కళాశాలలు వేసవి సెలవులు ముగుస్తుండ టంతో సింహాద్రినాధుని దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఆలయ ప్రాంగణంలో భక్త జనసంద్రంగా మారాయి. క్యూలైన్ల వద్ద భక్తులతో రద్దీ నెలకొంది. ఉదయం నుంచి ఏకధాటిగా కేశఖండనశాల, దర్శనానికి కంపార్టు మెంట్లలో ప్రవేశించే మార్గం ఈఓ. త్రినాధరావు కట్టుదిట్టంగా ఏర్పాటు చేయించి, అధికారులను అప్రమత్తంగా ఉంచారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎప్పటి కప్పుడు సిసి కెమారాలు పర్యవేక్షించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. కార్యనిర్వహణాధికారి భక్తులకు కావలసిన సౌకర్యాలను పర్యవేక్షిస్తూ వారికి కావలసిన అన్ని ఏర్పాట్లపై ఉద్యోగులకు తగు సూచనలు చేస్తూ వేసవి దృష్టిలో ఉంచుకొని భక్తులకు అసౌకర్యముల కలగకుండా తాగునీరు సదుపాయం మజ్జిగ, చిన్నపిల్లల కోసం పాలు బిస్కెట్లు పంపిణీ చేయించారు. కేశఖండన మరియు ప్రసాదాలు 100 రూపాయలు, 300 రూపాయల మరియు ఉచిత క్యూలైన్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు త్వరితగతిన దర్శనాలు కలిగే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆలయం, ప్రసాద కౌంటర్లు,గోపురం పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా శానిటేషన్ పనులను పరిశీలించారు. ఆలయ ఉద్యోగులు వారికి కేటాయించిన విధులలో నిమగ్నమై భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంద్ర త్రినాధరావు వారి సూచనల మేరకు ఉద్యోగులు తమకు కేటాయించిన విధులను నిర్వహించారు. వీరితో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బండారు రాంబాబు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి వి ఎస్ రామరాజు ఏఈఓ. రమణమూర్తి పిల్లా శ్రీనివాసు తదితరులు భక్తులకు కావలసిన సౌకర్యాలపై దృష్టి సారించి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు.

శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రిలో ఓసిటి ప్రారంభం

విశాలాంధ్ర-పెందుర్తి : జీవీఎంసీ 93 వ వార్డు, నాయుదు తోట వద్ద గల శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ లో, అత్యాధునిక ఆప్టికల్ కోహరెన్స్ టోమోగ్రఫీ (ఓసిటి) పరికరాలను విశాఖపట్నం పోర్ట్ అథారిటీ డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దూబే శనివారం ఉదయం ప్రారంభించారు. హాస్పిటల్ జనరల్ మేనేజర్ రాధాకృష్ణన్, రెటీనా విభాగం హెడ్ డాక్టర్ టి కృష్ణ కుమార్ తదితరుల సమక్షంలో, దుర్గేష్ కుమార్ దుబే ఓసిటిని ప్రారంభించారని ఆసుపత్రి డిప్యూటీ జనరల్ మేనేజర్ కే బంగార్రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసుపత్రిని సందర్శించిన దుర్గేష్ కుమార్ కు శంకర్ ఫౌండేషన్ సమాజానికి అందిస్తున్న సౌకర్యాలు, సేవలు గురించి రెటీనా విభాగం హెడ్ డాక్టర్ టి కృష్ణ వివరించగా, రోగులకు శంకర్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు సౌకర్యాలు దుర్గేష్ కుమార్ ను ఆకట్టుకున్నాయి. ఆప్టికల్ కోహరెన్స్ టోమోగ్రఫీ అనేది కంటి ఆసుపత్రులలో రెటీనా యొక్క అధిక-రిజల్యూషన్ క్రాస్-సెక్షనల్ చిత్రాలను పొందడానికి ఉపయోగించే నాన్-ఇన్వాసివ్ ఇమేజింగ్ టెక్నాలజీ. ఇది గ్లాకోమా, డయాబెటిక్ రెటినోపతి వయస్సు-సంబంధిత మాక్యులర్ డీజెనరేషన్ వంటి వివిధ కంటి పరిస్థితులను నిర్ధారించ దానికి పర్యవేక్షించ డంలో సహాయపడుతుందని కాంతి తరంగాలను ఉపయోగించి, ఓసీటీ యంత్రం వివరణాత్మక చిత్రాలను సంగ్రహిస్తుందని, నేత్ర వైద్యులు రెటీనా పొరలను అంచనా వేయడానికి వ్యాధి యొక్క ప్రారంభ సంకేతాలను గుర్తించడానికి వీలు కల్పిస్తుందని శంకర్ ఫౌండేషన్ వైద్యులు తెలియజేశారు. నొప్పిలేకుండా చేసే ప్రక్రియ ఆధునిక నేత్ర వైద్యంలో ఓసీటీ ని ఒక ముఖ్యమైన సాధనంగా పనుచేస్తుందని, రోగి సంరక్షణ, చికిత్స ఫలితాలను మెరుగు పరుస్తుందని వెల్లడించారు.

10న విశాఖలో 'ఫ్యాప్సీ' పురస్కారాలు!

విశాలాంధ్ర-విశాఖపట్నం : విశాఖ వేదికగా ఈనెల 10న నగరంలోని ఓ హెూటల్‌లో 'ఫ్యాప్సీ' (ఫెడరేషన్ ఆఫ్ ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ) అవార్డులందజేయనున్నట్టు ఆసంఘం ఏపీ అధ్యక్షులు కంకటాల మల్లికార్జునరావు (మల్లిక్) వెల్లడిరచారు. ఈ మేరకు నగరంలోని ఓహెూటల్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫ్యాప్సీ ఎక్సలెన్స్-2025పేరిట నిర్వహించనున్న ఈ అవార్డుల పురస్కారానికి ఏపీ పరిశ్రమల మంత్రి టీజీ భరత్‌తో పాటు పలువురు పారిశ్రామిక వేత్తలు, మరికొంతమంది ప్రముఖులు హాజరు కానున్నట్టు నిర్వాహకులు తెలిపారు. 11రంగాల్లో ప్రముఖ పరిశ్రమలకు జ్యూరీ అవార్డులు ఎంపిక చేసిందని, అందుకు ఏపీ వ్యాప్తంగా ఇప్పటికే 90నామినేషన్లు అందాయన్నారు. సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ సీవీ అచ్యుతరావు మాట్లాడుతూ ఏపీ విభజన తర్వాత తొలిసారి భారీ ఎత్తున నిర్వహించనున్న పురస్కార కార్యక్రమం ఇదన్నారు. మేనేజింగ్ కమిటీ సభ్యురాలు డాక్టర్ హేమ గరిగపాటి మాట్లాడుతూ తమ సంఘానికి 250మంది వరకు సభ్యులున్నారని, ప్రభుత్వం నిర్వహించే ఏ కార్యక్రమంలోనైనా తమ సంఘంలోని ఓ వ్యక్తిని ఆహ్వానిస్తోందని కొనియాడారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు దోహదపడేలా పారిశ్రామికంగా ప్రోత్సహించేందుకే ఈ అవార్డులంద జేస్తున్నట్టు తెలిపారు. సంఘం ఉపాధ్యక్షులు ఎ.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున తమకు అన్నివిధాలా సహకార మందుతోందని, తాము కూడా ఇప్పటి వరకు అనేక సార్లు ప్రభుత్వ పెద్దల్ని కలిసి సమస్యలపై చర్చించామని గుర్తు చేశారు. ఇప్పటికే తమ సంఘం తరపున అనేక విజయాలు సాధించామని మేనేజింగ్ కమిటీ మరో సభ్యుడు సీహెచ్ కిషోర్ కుమార్ తెలిపారు.

7 నుండి 10 వరకు ఏపీ పోర్టల్ సేవలు నిలుపుదల

విశాలాంధ్ర-పద్మనాభం : పద్మనాభం మండలం స్థానిక తాసిల్దార్ కే ఆనందరావు,,ఎంపీడీవో ఎం విజయకుమార్ తెలిపిన వివరాల మేరకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచనల మేరకు గ్రామ /వార్డు సచివాలయాల శాఖ నిర్వహిస్తున్న ఏపీ సేవా పోర్టల్ ను మైక్రోసాఫ్ట్ అజర్ క్లౌడ్ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డేటా సెంటర్కు(మైగ్రేషన్) తరలింపు చేపడుతున్న నేపథ్యంలో ఈ పనుల నిమిత్తం ఏడవ తారీఖు శనివారం నుండి పదవ తారీకు మంగళవారం వరకు ఏపీ సేవా పోర్టల్ ద్వారా సేవలను తాత్కాలికంగా నిలిపివేయడమైనదని తెలియజేశారు. ఆదాయ ధ్రువీకరణ పత్రము,సమగ్ర ధ్రువీకరణ పత్రము, భూమి ముటేషన్, రేషన్ /రైస్ కార్డులు,ఇళ్ల పట్టాలు,వృద్ధాప్య ధ్రువీకరణ పత్రాలు, వివాహ ధ్రువీకరణ పత్రము, రెవెన్యూ వాటర్ టాక్స్,పట్టణ పరిపాలన సంబంధించిన సేవలు, మత్స్యకార సేవలు పై సేవలు మినహా మిగిలిన ఇతర ప్రభుత్వ సేవలో మిగిలిన సేవలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ప్రజలందరూ ప్రభుత్వానికి సహకరించవలసిందిగా కోరారు.

బస్ స్టాండ్‌లో రిమోట్ ఫ్యాన్లు బిగింపు



విశాలాంధ్ర-సింహాచలం: గ్రేటర్ విశాఖ సింహాచలం ఆర్టీసీ బస్‌స్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం "ఏపీ స్టేట్ ఎనర్జీ కన్సర్వేషన్ మిషన్" సౌజన్యంతో ఆటంబర్గ్ కంపెనీ బిఎల్‌డిసి మోటార్ ఫ్యాన్లు 6 బిగించారు. ఈ ఫ్యాన్ల వలన విద్యుత్ ఆదా అవుతుంది. ఈ అత్యాధునిక ఫ్యానులు రిమోట్ కంట్రోల్ ద్వారా పనిచేస్తాయని డిపో మేనేజర్ యస్.శరత్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రమణమూర్తి, పర్యవేక్షణాధికారి (టాఫిక్) కుమారి పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర-నాతవరం : గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులును పట్టుకొని అరెస్ట్ చేసినట్టు నాతవరం సబ్ ఇన్స్పెక్టర్ భీమరాజు తెలిపారు. వివరాల్లోకి వెళితే శనివారం నాతవరం మండలం తాండవ జంక్షన్ వద్ద వాహన తనిఖీ చేస్తుండగా, గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకోవడం జరిగిందని, ఒక వ్యక్తి మైనర్ బాలుడు, మరొక వ్యక్తి పేరు మల్లపూడి యాసిన్, గుంటూరుకు చెందినవారని అన్నారు. వారి వద్ద నుండి 4.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కేజీహెచ్‌లో అవుట్ పోస్ట్ రోగుల నిరీక్షణా కేంద్రాలు ప్రారంభం

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : కేజీహెచ్‌లో మార్చురీ వద్ద పోలీస్ అవుట్‌పోస్ట్, టెస్లా సెంటర్ వద్ద రోగుల నిరీక్షణ ప్రాంతం షెడ్లు, ఫార్మసీ వద్ద రోగుల నిరీక్షణ ప్రాంతం షెడ్లు జనసేన పార్టీ విశాఖపట్నం నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, పోలీస్ కమిషనర్ శంఖ బ్రాత బాగ్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కేజీహెచ్‌లో మెరుగైన సదుపాయాలు కల్పనకు నిరంతర కృషి చేస్తున్నానని, ప్రణాళిక ప్రకారం మరిన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటినుంచి కేజీహెచ్ ను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో స్థానిక వైద్య సిబ్బంది కృషి చేస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. కేజీహెచ్‌లో వైద్య సిబ్బందికి, రోగులకు, రోగుల కుటుంబ సభ్యులకు నిరంతరం మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీహెచ్ సూపరింటెంట్ శివానంద ఏం సి ప్రిన్సిపాల్, స్థానిక కార్పొరేటర్ అప్పల రత్నం, వార్డు జనసేన అధ్యక్షురాలు యజ్ఞశ్రీ, పలు విభాగాల అధిపతులు, సిఐ జీ డి బాబు పాల్గొన్నారు.

త్యాగానికి సహనానికి ప్రతీక బక్రీద్

యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ

విశాలాంధ్ర-పెందుర్తి : త్యాగానికి, సహనానికి ప్రతీక బక్రీద్ పండుగని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీఉల్లా తెలిపారు. శనివారం బక్రీద్ సందర్భంగా రాష్ట్రంలోని ముస్లిం సోదరులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మక్కాస్థాపకుడు ఇబ్రహీం తన కొడుకు ఇస్మాయిల్‌ను అల్లాకు సమర్పించేందుకు సిద్ధపడటం గొప్ప విషయమని, అతని త్యాగనిరితికి గుర్తుగా ప్రతి ఏటా ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలందరూ బక్రీద్ పండుగను జరుపుకుంటారని తెలిపారు. అందరూ సంతోషంగా ఉండాలన్నదే ఖురాన్ సారాంశం అని పేర్కొన్నారు. లేకలేక పుట్టిన కొడుకు ఇస్మాయిల్‌ను అల్లాకు సమర్పించడానికి సిద్ధపడిన ఇబ్రహీం, అల్లా ప్రతినిధిగా భూమిపై సంచరించారని తెలిపారు.

శనివారం అప్పన్న ఆదాయం రూ.50.93 లక్షలు

విశాలాంధ్ర-సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి ఆలయంకు శనివారం రూ.50,93,155 లు ఆదాయం లభించింది. ఆర్జిత సేవలు వలన రూ.94,980/-, దర్శనాలు వలన రూ.29,74,200/- , ప్రసాదాల విక్రయాలు వలన రూ.13,72,960/-, తలనీలాలు సమర్పించే భక్తుల వలన రూ.3,98,960/-, వివిధ విరాళాలు సమర్పించిన భక్తుల వలన రూ.2,25,008/- ఆదాయం లభించింది అని కార్యనిర్వాహణాధికారి వి. త్రినాథరావు తెలిపారు.

DISTRICT COLLECTOR AND MAGISTRATE, VISAKHAPATNAM

Urgent Short Tender Notice

RFP no. 004/DPC/IYD-2025/VSKP, date 06-06-2025

RFPs are invited from the leading Event Management firms by the District Procurement Committee for the event work "Providing Event Management Arrangements of stage & 15 Yoga Compartments (each size apprx. 12.00 mts x 191.00 mts) with Amenities for the International Yoga Day-2025 on Beach Road between NTR circle to the Park hotel including beach front on 21st June, 2025 Visakhapatnam". The detailed RFP can be downloaded **www.visakhapatnam.ap.gov.in** from 06-06-2025. The last date for submission of bids is 09-06-2025 @ 3:00 PM

For more details contact: Joint Collector's Office, District Collectorate, Maharanipeta, Visakhapatnam. E-mail: jcvizag@gmail.com. Cell No.: 94408 18023.

District Procurement Committee, Visakhapatnam.